# ప్రపంచ ప్రధాన ప్రకృతి సిద్ధ మండలాలు

## రుతుపవన మండలం

106. మౌసమ్ అనే పదం ఏ భాషకు చెందింది?

జ. అరబ్బీ

107. రుతుపవన మండల ఉనికి ?

జ. ఖండాల తూర్పుతీరంలో 10 నుంచి 30 డిగ్రీల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య

108. రుతుపవన మండలం విస్తరించి ఉన్న ప్రాంతాలు?

జ. దక్షిణ, ఆగ్నేయ ఆసియా ప్రాంతం ఆస్ట్రేలియాలోని ఉత్తర, ఈశాన్య ప్రాంతం

109. భారతదేశంలో అత్యధిక వర్షపాతం పొందే మాసిన్‌రాం, చిరపుంజి ఏ ప్రాంతంలో ఉన్నాయి.

జ. ఖాసీ కొండలు

110. చలికాలపు వర్షపాతం రుతుపవన మండలంలో ఎక్కడ సంభవిస్తుంది?

జ. తైవాన్, వియత్నాంల్లోని అన్నం తీరం, భారతదేశంలోని ఆగ్నేయ ప్రాంతం

111. ప్రపంచంలో అత్యధిక జనసాంద్రత కలిగిన దేశం?

జ. బంగ్లాదేశ్

112. రుతుపవన మండలంలో అమలులో ఉన్న వ్యవసాయం?

జ. జీవనాధార వ్యవసాయం

113. భారతదేశం, బంగ్లాదేశ్ కలిసి ఏ పంటను ప్రపంచంలో అత్యధికంగా పండిస్తున్నాయి?

జ. జనుము

114. భారతదేశం, శ్రీలంకలు ప్రపంచంలో దేనిని అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్నాయి?

జ. తేయాకు

115. ప్రపంచంలో అత్యధికంగా పాడి పశువులను కలిగిన దేశం?

జ. భారతదేశం

116. రుతుపవన మండలంలో అత్యంత విలువైన అటవీ ఉత్పత్తి?

జ. టేకు

117. టేకు, వరి రెండింటిని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే దేశాలు?

జ. థాయిలాండ్, మయన్మార్

118. ప్రపంచంలో చెరుకు సాగుభూమి విస్తారంగా ఉన్న దేశం?

జ. భారతదేశం

## మధ్యధరా మండలం

119. మధ్యధరా ప్రకృతి సిద్ధ మండలానికి మరోపేరు?

జ. శుష్క వేసవి ఉప ఆయన రేఖా ప్రాంతాలు

120. మధ్య ధరా ప్రకృతి సిద్ధ మండల ఉనికి?

జ. ఖండాల పశ్చిమ తీరంలో 30 నుంచి 40డిగ్రీల ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య

121. మధ్య ధరా ప్రకృతి మండలంలోని శీతోష్ణస్థితి ప్రత్యేకత ?

జ. చలికాలం వర్షం సంభవిస్తుంది. వేసవి కాలం పొడిగా ఉంటుంది

122. మధ్యధరా మండలంలో వేసవి కాలంలో వీచే పవనాలు?

జ. సిరాకో, శాంటాఅనా

123. మధ్యధరా మండలంలో శీతాకాలంలో వీచే పవనాలు?

జ. బోరా, మిస్ట్రల్

124. హసియోండాలుగా పిలిచే అతి విశాలమైన వ్యవసాయ క్షేత్రాలు ఏ దేశంలో ఉన్నాయి?

జ. చిలీ

125. ద్రాక్షా సారాయిని పెద్ద మొత్తంలో ఎగుమతి చేస్తున్న దేశం?

జ. చిలీ

126. ఆఫ్రికా ఖండంలో పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందింది?

జ. కేప్‌టౌన్

127. నాణ్యమైన నారింజ పండ్ల ఎగుమతికి ప్రసిద్ధి చెందింది?

జ. కాలిఫోర్నియా

128. సార్డైన్, ట్యూనా చేపలకు ప్రసిద్ధి చెందింది?

జ. కాలిఫోర్నియా

129. ప్రపంచంలో పాదరసాన్ని ఉత్పత్తి చేసే ప్రధాన దేశం?

జ. ఇటలీ

130. విగ్రహాల తయారీకి ఉపయోగపడే కరారా పాలరాయికి ప్రపంచ ప్రసిద్ధి చెందింది?

జ. ఇటలీ

131. ప్రపంచంలో అతి దట్టమైన పెట్రోలియం క్షేత్రం ఉన్న సిగ్నల్-హిల్ ఎక్కడ ఉంది?

జ. కాలిఫోర్నియా

132. ప్రపంచంలోని అతిపెద్ద సీసం-యశదం గనులు ఎక్కడ ఉన్నాయి?

జ. ఆస్ట్రేలియాలోని బ్రోకెన్‌హిల్

133. సుగంధ పరిమళ ద్రవ్యాల పరిశ్రమల్లో ఉపయోగించే నూనెలను పుష్పాల నుంచి తయారుచేస్తున్న ప్రాంతం?

జ. ఫ్రాన్స్‌లోని గ్రాసె

134. ప్రపంచపు సార్డైన్ రాజధాని ?

జ. కాలిఫోర్నియాలోని మాంటేరే

135. ప్రపంచ సినిమా నిర్మాణ పరిశ్రమకు కేంద్రమైన హాలీవుడ్ ఎక్కడ ఉంది?

జ. యూఎస్ఏ కాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్‌ఏంజిల్స్

136. ఐరోపా ఖండపు ప్రాంగణాలు(The Play grounds of the Europe)గా పిలిచే ప్రాంతాలు?

జ. ఫ్రాన్స్, ఇటలీ దేశాల తీరమైదానాలు, డాల్మేషియా తీరం, క్రిమియా

137. కాసినోలకు ప్రసిద్ధి చెందిన దేశం?

జ. మొనాకో

138. మొనాకో ఏ దేశ దక్షిణ తీరంలో ఉంది?

జ. ఫ్రాన్స్

139. మధ్య ధరా మండలంలో లభించే ప్రధాన అటవీ ఉత్పత్తి?

జ. కార్క్ ఓక్

140. మధ్యధరా మండలంలో బాక్సైట్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం?

జ. ఫ్రాన్స్

## టైగా మండలం

141. టైగా భూములకు మరో పేరు?

జ. ఉప ఆర్కిటిక్ ప్రాంతాలు

142. టైగా మండల ఉనికి?

జ. ఉత్తరార్ధ గోళంలో మాత్రమే 55°, 70° అక్షాంశాల మధ్య

143. ప్రపంచంలోకెల్లా లోతైన మంచి నీటి సరస్సు?

జ. బైకాల్ సరస్సు

144. బైకాల్ సరస్సు ఎక్కడ ఉంది?

జ. టైగా మండలంలోని సైబీరియాలో

145. ప్రపంచంలో అత్యధిక సాంవత్సరిక ఉష్ణోగ్రతా తారతమ్యాలను నమోదు చేసే ప్రాంతం?

జ. సైబీరియాలోని వెర్ఖోయానస్క్

146. సైబీరియాలోని వెర్ఖోయానస్క్ ప్రాంతంలో సరాసరి ఉష్ణోగ్రతా తారతమ్యం ?

జ. 65°C

147. ఉత్తరార్ధ గోళానికి సంబంధించినంతవరకు ఇప్పటి వరకు నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ?

జ. –68°C

148. ఉత్తరార్ధ గోళంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రతను ఎప్పుడు, ఎక్కడ గుర్తించారు?

జ. 1982వ సంవత్సరంలో ఫిబ్రవరి 5, 7 తేదీల్లో సైబీరియాలో

149. సైబీరియా ప్రాంతానికి మరో పేరు?

జ. శీతల ప్రాంతం

150. 60° ఉత్తర అక్షాంశం వద్ద జూన్ 21వ తేదీన ఓ రోజులో పగటికాలం ఎంత ఉంటుంది?

జ. 18½ గంటలు

151. ఇదే ప్రాంతంలో డిసెంబర్ 22న పగటి కాలం?

జ. 5 లేదా 6 గంటలు

152. సంవత్సరంలో సగటున 210 రోజుల పాటు ఘనీభవించి ఉండే నది?

జ. యాకుట్స్క్ వద్ద ఉండే లీనా నది

153. టైగా మండలంలో ఎలాంటి వర్షపాతం, ఎప్పుడు సంభవిస్తుంది?

జ. చక్రవాత వర్షపాతం, వేసవికాలంలో

154. ప్రపంచపు అతిపెద్ద అరణ్య మేఖల్లో ప్రసిద్ధి చెందిన సతతహరిత శృంగాకారపు అరణ్యాలు ఏ ప్రకృతి సిద్ధ మండలంలో విస్తరించి ఉన్నాయి?

జ. టైగా మండలం

SAKSHI

155. ప్రపంచంలో న్యూస్ ప్రింట్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేసే ప్రాంతం?

జ. కెనడా

156. టైగా మండలంలో అతి ప్రధానమైన, అత్యంత ఆకర్షణీయమైన వాణిజ్య కార్యకలాపం?

జ. ఫర్ వాణిజ్యం

157. ప్రపంచంలో కెల్లా అతి విశిష్టమైన ఇనుప ఖనిజ నిక్షేపాలను ఏ దేశంలో తవ్వి తీస్తున్నారు?

జ. స్వీడన్

158. కొయ్య గుజ్జు తయారీలో ప్రపంచంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తున్న దేశం?

జ. కెనడా

159. టైగా మండలంలోని ఉత్తర ధృవానికి దగ్గరగా ఉండే నగరం?

జ. ముర్మాన్స్క్

160. ఫెయిర్ బాంక్స్ నగరం ఎక్కడ ఉంది?

జ. కెనడా

## టండ్రా మండలం

161. టండ్రాలు అంటే?

జ. మంచు ఎడారులు లేదా శీతల ఎడారులు

162. టండ్రాలు ఎక్కడ విస్తరించి ఉన్నాయి?

జ. ఆర్కిటిక్ వలయానికి ధృవహిమచ్ఛాదిత ప్రాంతానికి మధ్య విస్తరించి ఉన్నాయి

163. టండ్రా ప్రాంతాల్లో దాదాపు 3 నెలలపాటు సూర్యుడు ఉదయించకపోయినప్పటికీ కటిక చీకటి ఏర్పడదు ఎందువల్ల?

జ. ఆకాశంలోని సంధ్య వెలుతురు, మంచుపొర మీద పడి పరావర్తనం చెందే నక్షత్రాల కాంతి , అప్పుడప్పుడు ఏర్పడే రంగుతెరల వల్ల

164. టండ్రా ప్రాంతంలోని ఆకాశంలో అప్పుడప్పుడు ఏర్పడే ఆకుపచ్చ, ఎరుపు రంగు తెరలు?

జ. అరోరా బొరియాలిస్

165. మోజెస్, లైచెన్లు, సెడ్జిలు వంటి మొక్కలు ఎక్కడ పెరుగుతాయి?

జ. టండ్రా భూములు

166. టండ్రాల్లో పెరిగే పూల మొక్కలు?

జ. పాపీలు, లిల్లీలు, బటర్‌కప్‌లు, వయొలెట్లు

167. పక్షులు గుంపులుగా జీవించే ప్రాంతాలను ఏమంటారు?

జ. రూకరీలు

168. టండ్రాలోని ప్రజల ముఖ్య వృత్తి?

జ. వేట, చేపలు వేట

169. యురేషియాలోని టండ్రాల్లో నివసించే వారిని ఏమంటారు?

జ. లాప్‌లు

170. ఉత్తర అమెరికాలోని టండ్రాల్లో నివసించే వారిని ఏమంటారు?

జ. ఎస్కిమోలు

171. టండ్రాల్లో బండ్లు లాగేందుకు ఉపయోగపడే జంతువు?

జ. స్లెడ్జ్ కుక్కలు

172. టండ్రా ప్రాంత వాసుల ప్రధాన పెంపుడు జంతువు?

జ. ధృవపు జింక

## భూమధ్య రేఖా మండలం(ఇంటర్ లెవెల్)

173. భూమధ్య రేఖా మండల ప్రాంతాన్ని దేన్ని బట్టి పిలుస్తారు?

జ. ఉనికి

174. వర్షపాతాన్ని బట్టి ఈ ప్రాంతంను ఏమంటారు?

జ. ఆయన రేఖా వర్షపాత మండలం

175. ఉద్భిజ్జాలు (వృక్ష సంపద)ను బట్టి ఈ ప్రాంతంను ఏమంటారు?

జ. సెల్వాలు లేదా సతత హరిత వర్షారణ్యాలు

176. డోల్డ్రమ్స్ లేదా భూమధ్య రేఖా ప్రశాంత మండలమని ఎందుకు పిలుస్తారు?

జ. అల్పపీడనం వల్ల

177. ఆఫ్రికా ఖండంలోని భూమధ్య రేఖా ప్రాంతపు ఆడవుల్లో ఏ జంతువులు ఎక్కువగా ఉంటాయి?

జ. నీటి గుర్రాలు

178. కర్రలతోను, చెట్ల కొమ్మలతోను అర్ధ చంద్రాకారపు గుడిసెలను నిర్మించుకుని నివసించే వారు?

జ. పిగ్మీలు

179. ఖాళీ స్థలాల్లో స్తంభాలను పాతి వాటిపైన గుడిసెలను నిర్మించుకునే వారు?

జ. సమాంగ్‌లు/ సకామిలు, హెడ్ హంటర్స్, కాబు జాతి వారు.

# ఎడారులు

180. భాష్పీభవనం ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?

జ. ఉష్ణోగ్రత ఎక్కువగాను, వర్షపాతం తక్కువగా ఉన్న ప్రదేశంలో

181. ఉష్ణమండల ఎడారులకు ఉదాహరణ?

జ. సహారా, అరేబియా, థార్, పశ్చిమ ఆస్ట్రేలియా

182. మధ్య అక్షాంశ ఎడారులకు ఉదాహరణ?

జ. గోబి, షామోగా

183. అటకామా ఎడారి ఏ దేశాల్లో విస్తరించి ఉంది?

జ. చిలీ, పెరూ

184. సైమూన్స్ అంటే?

జ. ఎడారుల్లో సంభవించే ఇసుక తుఫానులు

185. వాడీల అడుగున ఉన్న నీరు ఉపరితలం చేరితే వాటిని ఏమంటారు?

జ. ఒయాసిస్‌లు

186. కనోట్‌లు అంటే?

జ. ఎడారుల్లో నీటి ప్రవాహం కోసం తవ్విన సొరంగాలు

187. ఆస్ట్రేలియాలో ఏర్పాటు చేసిన కృత్రిమ ఒయాసిస్సులను ఏమంటారు?

జ. ఆర్టీషియన్ బావులు

188. ఆస్ట్రేలియాలోని ఎడారుల్లో నివసించే సంచార జీవులను ఏమంటారు?

జ. బిండిబాలు

189. బిండిబాల ముఖ్య వృత్తి?

జ. వేట

190. సహారా, అరేబియా ఎడారుల్లో నివసించే సంచార జీవులను ఏమంటారు?

జ. టౌరేగులు

191. టౌరేగుల ముఖ్య వృత్తి?

జ. పశుపాలన

# సవన్నాలు లేదా ఉష్ణమండల పచ్చిక బయళ్లు

192. సవన్నాలకున్న ఇతర పేర్లు?

జ. తృణ మండలాలు, అయన రేఖా తృణ మండలం

193. సవన్నాలు ఎక్కువగా ఏ దేశంలో విస్తరించి ఉన్నాయి.

జ. సుడాన్

194. చీజ్ అనేది ఏ ప్రాంతంలోని వ్యవసాయ ఉత్పత్తి?

జ. సవన్నాలు

195. సవన్నాలు ఏ ప్రకృతి సిద్ధ మండలాల మధ్య ఖండాల మధ్య భాగంలో ఉన్నాయి?

జ. సెల్వాలు, ఎడారులు

# సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్లు

196. సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్లను ఏ విధంగా పిలుస్తారు?

జ. సమశీతోష్ణ తృణ భూములు

197. స్టెప్పీలు ఎక్కడ విస్తరించి ఉన్నాయి?

జ. ఇటలీలోని పో మైదానం, డాన్యూబ్ హరివాణం- ఉక్రెయిన్‌ల మధ్య ప్రాంతం
యుగోస్లోవియా, హంగరీ, బల్గేరియా, రుమేనియా, రష్యా, ఉక్రెయిన్

198. అర్జంటైనా దేశం పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న పచ్చిక బయళ్లను ఏమంటారు?

జ. పంపాలు

199. వెల్డులు ఎక్కడ విస్తరించి ఉన్నాయి?

జ. దక్షిణాఫ్రికాలోని ట్రాన్స్‌వాల్, ఆరంజ్ ఫ్రిస్టేట్

200. ఆస్ట్రేలియాలోని డౌనులు ఏ నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి?

జ. ముర్రే, డార్లింగ్

201. ఆల్ఫా ఆల్ఫా గడ్డి ఎక్కడ పెరుగుతుంది?

జ. పంపాలు

202. స్టెప్పీలు ఎక్కువగా ఏ దేశంలో విస్తరించి ఉన్నాయి?

జ. రష్యా

SAKSHI

# ఋతుపవన మండలం

203. ఋతుపవన మండలం సవన్నా ప్రాంతానికి ఏ వైపున ఉంది?

జ. తూర్పు

204. ఋతుపవన మండలంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఏ నెలల్లో నమోదు అవుతాయి?

జ. మే, జూన్

205. ప్రపంచ జనాభాలో ఎన్నో వంతు జనాభా ఋతుపవన మండలంలో నివసిస్తున్నారు?

జ. 1/4 వ వంతు

206. ఋతుపవన మండలంలోని ఏ దేశాల్లో తప్ప మిగిలిన అన్ని దేశాల్లో వరి వాణిజ్య పంట?

జ. భారతదేశం, చైనా

207. ఋతుపవన మండలంలో ప్రధాన పంట?

జ. వరి

# మధ్యధరా మండలం

208. ఆస్ట్రేలియాలోని ఏ రాష్ట్రంలో మధ్యధరా మండలం విస్తరించి ఉంది?

జ. విక్టోరియా

209. వేసవి కాలంలో మధ్యధరా ప్రాంతంలో వీచే పవనాలు?

జ. పొడి వ్యాపార పవనాలు

210. శీతాకాలంలో సముద్రాలపై నుంచి ఏ పవనాలు వీస్తాయి?

జ. నీటి ఆవిరితో కూడిన పశ్చిమ పవనాలు

211. మధ్యదరా మండలంలో వర్షపాతం ఎప్పుడు ఎలా సంభవిస్తుంది?

జ. శీతాకాలంలో చక్రవాతాల వల్ల

212. శాంతా అనా అనే వేడి పవనాలు ఏ ప్రాంతం నుంచి వీస్తాయి?

జ. దక్షిణ కాలిఫోర్నియా

213. జెరోఫైటిక్ జాతికి చెందిన మొక్కలు ఏ మండలంలో ఎక్కువగా పెరుగుతాయి?

జ. మధ్యధరా మండలం

214. మధ్యధరా మండలంలో ముఖ్యమైన ధాన్యపు పంటలు?

జ. గోధుమ, బార్లీ

215. మధ్యధరా మండలానికి ప్రత్యేకతను తీసుకువస్తున్న వృక్షాలు?

జ. ఆలీవ్ వృక్షాలు

216. పట్టు పురుగులకు అనువైన వాతావరణం ఏ ప్రకృతి సిద్ధ మండలంలో ఉంది?

జ. మధ్య ధరా మండలం

## టైగా మండలం

217. టైగా అంటే ఏ భాషలో శృంగాకార అటవీ ప్రాంతం అని అర్థం?

జ. రష్యన్

218. టైగా మండలం ఏ అక్షాంశాల మధ్య ఉంది?

జ. $55^{\circ}$ ఉత్తర అక్షాంశం నుంచి $66\frac{1}{2}^{\circ}$ ఉ. అ. (అర్కిటిక్ వలయం)

219. టైగా మండలంలో ఉష్ణోగ్రత ఘనీభవన స్థానం కంటే తక్కువగా ఎంత కాలం ఉంటుంది?

జ. 6 నెలల కంటే ఎక్కువ

220. టైగా మండలంలో జల విద్యుత్ ఉత్పాదన అధికంగా ఉన్న ప్రాంతం?

జ. స్కాండినేవియా

## టండ్రా మండలం

221. టండ్రా మండలంలో ఉష్ణోగ్రతలు ఘనీభవన స్థానం కంటే తక్కువగా ఎంత కాలం ఉంటుంది?

జ. 9 నుంచి 10 నెలలు

222. టండ్రా మండలంలో జనసాంద్రత?

జ. ఒకటి కంటే తక్కువ

223. టండ్రాల్లో నివసించే సంచార జీవులు వేసవి, శీతాకాలంలో ఎటువైపు సంచారం చేస్తాయి?

జ. వేసవిలో ఉత్తర దిశలో, శీతాకాలంలో దక్షిణ దిశలో

224. సైబీరియాలోని లాపుల ముఖ్య పెంపుడు జంతువు?

జ. రైన్‌డీర్

225. టండ్రా ప్రాంతాల్లో ఎక్కువ బొచ్చు కలిగి ఉన్న జంతువు?

జ. ఎర్మైన్